సాక్షి
అనకాపల్లి
శనివారం । 27 । జనవరి । 2024



ఘనంగా క్షీరాభిషేక సేవ
విశాఖ నగరంలోని బురుజుపేటలో వెలసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు.



సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు
డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు చీడికాడ మండలంలో రూ.2.64 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 8లో

వెంకన్నకు పంచామృతాభిషేకం
పెందుర్తి వెంకటాద్రిపై కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం పంచామృత అభిషేకం నిర్వహించారు.





సంగివలసలో సభా వేదిక

ఎన్నికల సమరానికి సిద్ధం



ఏర్పాట్లపై పోలీసు అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్సీ తలశిల రఘురాం



ముస్తాబైన వేదిక

- భీమిలి నుంచి సీఎం జగన్ ఎన్నికల శంఖారావం
- సంగివలసలో 15 ఎకరాల విస్తీర్ణంలో భారీ బహిరంగ సభ
- 34 నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో సీఎం జగన్ మాటామంతీ
- ఉమ్మడి జిల్లాల నుంచి లక్షల్లో తరలిరానున్న ప్రజలు
- మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ చేరుకోనున్న సీఎం
- గంటన్నరపాటు నేతలతో ముఖాముఖి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగం
- సాయంత్రం 5.30కు తిరుగు పయనం

సాక్షి, విశాఖపట్నం/తగరపువలస: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు సర్వం సన్నద్ధమైంది. భీమిలి నుంచి సీఎం ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు. ఉత్తరాంధ్ర నుంచే ఎన్నికల సమరానికి శ్రేణులను సమాయత్తం చేయనున్నారు. 'సిద్ధం' పేరుతో భీమిలి నియోజకవర్గం సంగవలస గ్రామంలో 15 ఎకరాల విస్తీర్ణంలో భారీ బహిరంగ సభకు వైఎస్సార్‌సీపీ నేతలు భారీ ఏర్పాట్లు చేశారు. 34 అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి నాయకులు, కార్యకర్తలతో పాటు లక్షలాది మంది ప్రజలు సభకు తరలిరానున్నారు.

శనివారం సాయంత్రం 3.30 నుంచి 5 గంటల వరకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సభ జరగనుంది. ఉత్తరాంధ్రలో 34 అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి నియోజకవర్గాల వారీగా నాయకులు, కార్యకర్తలు, గృహసారథులతో సీఎం జగన్ ముఖాముఖి ముచ్చటించనున్నారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను స్వయంగా తెలుసుకోనున్నారు. అలాగే కొన్నిచోట్ల ఇన్‌చార్జ్‌లను ఎందుకు మార్చాల్సి వచ్చిందో సీఎం తెలియజేయనున్నారు. ప్రభుత్వ హయాంలో చేసిన సంక్షేమం, చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించనున్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన వైవీ సుబ్బారెడ్డి, తలశిల

మూడు రోజులుగా జరుగుతున్న సిద్ధం బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభా ఏర్పాట్లను సీఎం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాసు పరిశీలించారు.

వేదిక ఇలా..

- ఉత్తరాంధ్రలో 34 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి లక్షల మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సభకు తరలిరానున్నారు. దీంతో అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నారు.
- అన్ని వైపుల నుంచి ప్రతి ఒక్కరికీ కనిపించేలా సభా వేదికను 80x48 అడుగుల విస్తీర్ణంలో సభా వేదిక సిద్ధం చేశారు.
- ఈ వేదికపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఉత్తరాంధ్రకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సమన్వయకర్తలు, పార్టీ అధ్యక్షులు ఆశీనులవుతారు.
- వేదిక ముందు నియోజకవర్గాల వారీగా 35 బ్లాకులు ఏర్పాటు చేశారు.
- వేదిక నుంచి బ్లాకుల వరకు టీ ఆకారంలో ర్యాంపు సిద్ధం చేశారు. దీనిని జాతీయ రహదారి వైపు 350 అడుగులు, కుడి, ఎడమల వైపు చెరో 75 అడుగుల మేర నిర్మిస్తున్నారు.
- వేదిక చుట్టూ 'సిద్ధం' పేరుతో ఫ్లెక్సీలు కట్టి బెలూన్లు ఏర్పాటు చేస్తున్నారు. భీమిలి మొత్తం వైఎస్సార్‌సీపీ జెండాలు, ఫ్లెక్సీలతో కళకళలాడుతోంది.
- సీఎం జగన్ ఈ ర్యాంపు మీదుగా నడిచి ఆయా నియోజకవర్గాల నాయకులతో మాట్లాడుతారు.
- సభ జరుగుతున్న చుట్టుపక్కల ప్రదేశాలు బంగ్లామెట్ట, సంగివలస, ఆదర్శనగర్, చెరకుపల్లి ఇలా పలు ప్రాంతాల్లో 30 ఎకరాలలో పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు.
- సభను ఆనుకొని అనిల్ నీరుకొండ మెడికల్ కళాశాల అవుట్‌గేట్‌కు ఎదురుగా 6 ఎకరాల విస్తీర్ణంలో హెలిప్యాడ్ నిర్మించారు.
- శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి కాన్వాయ్‌కు సంబంధించి ట్రయల్ రన్ కూడా నిర్వహించారు.

భారీ భద్రతా చర్యలు : సీఎం జగన్ సభకు పోలీసులు భారీ భద్రతా చర్యలు చేపడుతున్నారు. సభ వేదిక వద్ద బందోబస్తుతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, రక్షణ చర్యలకు సుమారు 3 వేల మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని వినియోగిస్తున్నారు. ఇప్పటికే సభా స్థలిలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో క్షుణ్ణంగా తనిఖీ చేపట్టారు. సభ వేదికకు సమీపంలో ఉన్న బిల్డింగ్‌లు, అపార్ట్‌మెంట్లపై ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి నుంచి నిరంతర నిఘా పెడుతున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టులో కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. వెస్ట్ డివిజన్ ఏసీపీ అన్నెపు నరసింహ మూర్తి శుక్రవారం విమానాశ్రయంలో సిబ్బంది పలు సూచనలు చేశారు.

ముఖ్యమంత్రి పర్యటన ఇలా..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం మధ్యాహ్నం 2.05 గంటలకు గన్నవరంలో బయలుదేరి 3 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో సంగివలస గ్రామంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన సభాస్థలికి చేరుకుంటారు. 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం సభాస్థలి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 5.25 గంటలు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి 5.35 గంటలకు విమానంలో బయలుదేరి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.

సభా ప్రాంగణం కళకళ



హోర్డింగ్‌లతో స్వాగతం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభతో ఆ ప్రాంతం రూపురేఖలు మారిపోయాయి. సభా వేదిక పరిసర ప్రాంతాల్లో అదనపు సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రభుత్వ స్థలాల్లోనే కాకుండా ప్రైవేటు ప్రాంతాల్లో కూడా ఉన్న తుప్పలు, డెబ్రిస్ తొలగించారు. గ్రావెల్‌తో ఆ ప్రాంతాన్ని చదును చేశారు. కొత్తగా వీధిదీపాలు ఏర్పాటు చేశారు. డివైడర్లు, అండర్‌పాస్ రహదారులకు ఇరువైపులా రంగులు వేశారు. హెలిప్యాడ్ నుంచి సభ జరిగే వేదిక చుట్టూ డ్రైనేజీలు, రహదారులు నిర్మించారు.

సభను హోరెత్తించాలి

తుమ్మపాల: భీమిలిలో శనివారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించనున్న సభతో ఎన్నికల శంఖారావం పూరించనున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. స్థానిక రింగ్‌రోడ్డులో మంత్రి కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కర్త మలసాల భరత్‌కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజులతో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాదిమంది పాల్గొనే ఈ సభను జిల్లాకు చెందిన పార్టీ కార్యకర్తలు హోరెత్తించాలన్నారు. తమ పాలనలో మేలు జరిగిందని భావిస్తేనే తమకు ఓటు వేయాలని అడిగే దమ్మున్న ఏకైక నాయకుడు జగనన్న అని చెప్పారు. మలసాల భరత్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పట్టణంతో పాటు ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, గృహసారథులు సభకు తరలిరావాలన్నారు. అంతకుముందు కరపత్రాలను విడుదల చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, జాజుల రమేష్ పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేసిన బొడ్డేడ, మలసాల





పరేడ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, ఎస్పీ మురళీకృష్ణ

గణతంత్రం.. ప్రగతి మంత్రం

- సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి కల్పనకు పెద్దపీట
- విద్య, వైద్యం, వ్యవసాయంలో నూతన పోకడలు
- పేదలందరికీ గూడు కల్పించడంలో ముందంజ
- గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి
- 632మందికి మెరిట్ అవార్డుల ప్రదానం

సాక్షి, అనకాపల్లి: ప్రతి పల్లె ప్రగతి పథంలో ముందుకు దూసుకెళుతోందని, సంక్షేమం, అభివృద్ధి, మౌలిక వసతులు, ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తూ సామాజిక, ఆర్థిక స్వావలంబన కోసం అనేక సంక్షేమ పథకాలను పేదలకందిస్తున్నామని కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి చెప్పారు. జిల్లాల పునర్విభజనలో నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాలో సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామీణాభివృద్ధి జరుగుతోందన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. కలెక్టర్ జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీసు దళాలు కవాతు నిర్వహించాయి. పోలీసు వాహనంపై నుంచి కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, ఎస్పీ మురళీకృష్ణ గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికీ కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లావ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 632 మంది ఉద్యోగులకు మెరిట్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 57 నెలల పాలనలో జిల్లా ఎంతో సంక్షేమాభివృద్ధి సాధించిందని, పారిశ్రామికంగా పరుగులు పెడుతోందన్నారు. జిల్లాలో అమలవుతున్న పథకాలు, వివిధ శాఖల ప్రగతిని ఆయన వివరించారు.

- వ్యవసాయ శాఖ: 'రైతు భరోసా పథకం' ద్వారా 2,65,778 మంది రైతు కుటుంబాలకు రూ.304.43 కోట్లు పెట్టుబడి సహాయం అందించారు. 23,752 క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను రూ.3.16 కోట్ల రాయితీతో రైతులకు సరఫరా చేశారు. యంత్ర సేవా కిసాన్ డ్రోన్ పథకం ద్వారా రూ.14.25 లక్షల వ్యయంతో జిల్లా 19 మంది కిసాన్ డ్రోన్ పైలట్లకు శిక్షణ కల్పించాం.
- **ఉద్యానవన శాఖ: జిల్లాలో రూ.2.8 కోట్లతో 725 మంది రైతులతో నూతనంగా 710 హెక్టార్ల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ తోటలను సాగు చేశారు. పీఎంఎఫ్ఎంఈ ద్వారా రూ.2.3 కోట్ల సబ్సిడీతో 220 యూనిట్లు నెలకొల్పారు.**
- పశుసంవర్థక శాఖ: డాక్టర్ వైఎస్సార్ బీమా పథకం కింద జిల్లాలో 5,852 పశువులు, జీవాలకు పశు బీమా చేయించారు. డాక్టర్ సంచార పశు ఆరోగ్య సేవ పథకం ద్వారా 6 నియోజకవర్గాల్లో 16,715 పశువులకు 108 తరహాలో అత్యవసర సేవలు అందించారు.
- మత్స్యశాఖ: 'డా. వైఎస్సార్. మత్స్యకార భరోసా పథకం' ద్వారా 10,750 మత్స్యకార కుటుంబాలకు రూ.10 వేల చొప్పున మొత్తం 10.75 కోట్ల చేపలవేట భృతి అందించారు. 3,273 మంది మత్స్యకారులకు ప్రతి నెల పింఛన్ అందిస్తున్నారు.
- 'వైఎస్సార్ ఆసరా' ద్వారా 31,910 స్వయం సహాయక సంఘాలకు ఇప్పటివరకు నాలుగు విడతల్లో రూ.997.19 కోట్ల రుణ మాఫీ జరిగింది. 'వైఎస్సార్ సున్నావడ్డీ' ద్వారా 36,601 స్వయం సహాయక సంఘాలకు రూ. 118.77 కోట్లు.. 'వైఎస్సార్ చేయూత' ద్వారా 1,15,101 మంది మహిళలకు ఇప్పటివరకు మూడు విడతలలో రూ. 582.85 కోట్లు మంజూరు చేశారు. 'జగనన్న తోడు పథకం' ద్వారా 1,25,999 మంది చిరు వ్యాపారులకు రూ.128.48 కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారు.
- జిల్లా నీటి యాజమాన్య సంస్థలో.. 2,97,827 మంది వేతనదారులకు ఉపాధి హామీ పథకం ద్వారా రూ.287.11 కోట్లతో 107.73 కోట్ల పనిదినాలు కల్పించారు.
- జిల్లాలో 1,908 అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రతి నెల సుమారు 17,897 మంది గర్భిణులు, బాలింతలకు, 68,927 మంది ఐదేళ్ల లోపు పిల్లలకు రూ.96 కోట్ల అందించారు.



మొదటి బహుమతి పొందిన 'ఎన్నికల నిర్వహణ- ఏర్పాట్లు' శకటం



జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, ఎస్పీ మురళీకృష్ణ

- జగనన్న విద్యాదీవెన ద్వారా 40,164 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు రూ.97.60 కోట్లు మంజూరు చేశారు. జగనన్న వసతి దీవెన కింద 37,377 మంది అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు రూ.34.61 కోట్లు అందించారు.
- పంచాయతీరాజ్ శాఖలో రూ.192 కోట్లతో 334 సచివాలయ భవనాల నిర్మాణం పూర్తి చేశారు. రూ.86 కోట్లతో 211 ఆర్బీకేలు పూర్తయ్యాయి. రూ.61 కోట్లతో 142 వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలను పూర్తి చేశారు.
- ప్రధానమంత్రి ఆవాస్ యోజన–వైఎస్సార్ బి.ఎల్.సి. పథకంలో భాగంగా 62,954 గృహాలకు గానూ 23,333 పూర్తయ్యాయి. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో రూ.501.39 కోట్లతో లబ్ధిదారులకు జమ చేశారు.
- విద్యాశాఖ: నాడు–నేడు రెండో దశ కింద ఇప్పటివరకూ రూ.256 కోట్ల వ్యయంతో 605 ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరించారు. అమ్మ ఒడి పథకంలో 1.51 లక్షల మంది తల్లుల బ్యాంకు ఖాతాలలో రూ.226.30 కోట్లు జమ చేశారు. జగనన్న విద్యా కానుక పథకం ద్వారా 1.23 లక్షల విద్యా కానుక కిట్లను అందించారు. 2023–24లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.20.65 కోట్లతో 14,969 బైజూస్ టాబ్‌లను అందించారు.
- అనకాపల్లి–అచ్యుతాపురం రోడ్డు విస్తరణకు రూ.347 కోట్లు మంజూరు చేశారు. భూసేకరణ కూడా ముగింపు దశలో ఉంది. కశింకోట–బంగారుమెట్ట రోడ్డు విస్తరణకు మిగతా 8వ పేజీలో ▶



విద్యాశాఖ శకటం



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



విశాఖ కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మల చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న అనకాపల్లి జీవీఎంసీ జోనల్ కమిషనర్ సురా వెంకటరమణ

కూటికుప్పలకు అభినందన



అభినందిస్తున్న గవర్నర్

కంచరపాలెం: విజయవాడలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ×ఎట్ హోమ్ ఫంక్షన్×లో ప్రముఖులను సత్కరించే వేదికపై శుక్రవారం పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావును రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందించారు. ప్రముఖులను గుర్తించి అభినందించడం ఎంతో ఆనందంగా ఉందని కూటికుప్పల పేర్కొన్నారు.

ఉత్కంఠగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



తలపడుతున్న మహిళా జట్లు

- రెండో రోజు నువ్వా నేనా అన్నట్టు తలపడిన జట్లు

చోడవరం: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు శుక్రవారం ఎంతో ఉత్కంఠంగా జరిగాయి. పోటీలను చూసేందుకు వచ్చిన క్రీడాభిమానులతో అంకుపాలెంలో క్రీడా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ గ్రామంలో దుర్గాంబిక అమ్మవారి పండగను పురస్కరించుకొని రాష్ట్రస్థాయి మహిళ, జిల్లా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. 9 జిల్లాల నుంచి 9 మహిళా టీమ్‌లు నువ్వా నేనా అన్నట్టుగా పోటీ పడుతున్నాయి. రెండో రోజు జరిగిన పోటీల్లో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా ప్రోత్సహిస్తుందన్నారు. ఆడుదాం.. ఆంధ్రా పోటీల ద్వారా గ్రామాల్లో మరుగున పడిపోతున్న క్రీడాకారులను వెలుగులోకి తేవాలని ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు పాల్గొన్నారు. ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వీరలంకయ్య, రిఫరీస్ బోర్డు చైర్మన్ బాలు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఈ పోటీలను పర్యవేక్షిస్తున్నారు. రెండోరోజు గుంటూరు జట్టుతో జరిగిన పోటీలో విజయనగరం జట్టు, కృష్ణా జిల్లాపై శ్రీకాకుళం జట్టు, అనకాపల్లిపై తూర్పు గోదావరి, గుంటూరుపై విశాఖపట్నం, అనకాపల్లిపై విజయనగరం జట్లు గెలిచాయి.



ఉత్తమ సేవలకు పురస్కారాలు

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి విశేష సేవలందించిన ప్రభుత్వోద్యోగులకు గుర్తింపు లభించింది. 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని వీరికి గౌరవ సత్కారం దక్కింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు శుక్రవారం అనకాపల్లి జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, జేసీ జాహ్నవి, ఎస్పీ కేవీ మురళీకృష్ణ ప్రశంసాపత్రాలతోపాటు జ్ఞాపికలు ప్రదానం చేశారు.

కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న డీఆర్వో బి.దయానిధి, ఉత్తమ కానిస్టేబుల్‌కు బ్యాడ్జీ అతికిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, పీడీ అనంతలక్ష్మి, ఆర్డీవో ఎ.జె.చిన్నికృష్ణ, సీపీవో జి.రామారావు, డీఎంహెచ్‌వో ఎ.హేమంత్, డ్వామా పీడీ సందీప్, సర్వే శాఖ ఏడీ ఎస్.గోపాలరాజు, ఆర్అండ్‌బీ ఈఈ రమేష్,



డీపీవో శిరీషారాణి, డీఎఫ్‌వో లక్ష్మణరావు, ఎస్‌డీసీ కె.రమామణి, డీఎల్‌డీవో ఎస్.మంజులావాణి, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాడుగుల మురళీకృష్ణ, ఏపీపీ బి.వి.సత్యనారాయణ, కానిస్టేబుల్ పి.అప్పలరాజు, ఎస్పీ కార్యాలయ కానిస్టేబుల్ అజిత్



డీఆర్‌డీఏ పీడీ శచీదేవి, డీసీహెచ్ఎస్ శ్రీనివాసరావు, అగ్రికల్చర్ జిల్లా అధికారి బి.మోహన్‌రావు, డీఏహెచ్‌వో బి.ప్రసాదరావు, మార్కెటింగ్ ఏడీ రవికిరణ్, డీఈవో వెంకటలక్ష్మమ్మ, ప్రొహిబిషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి ఎ.వి.రమణ, తహసీల్దార్ కనకారావు, డీటీ శ్రీరామ్మూర్తి, ఆర్ఐ రమేష్, అడిషనల్ ఎస్పీ అదిరాజ్‌సింగ్, డీఎస్పీ వి.సుబ్బరాజు, ఎస్ఐ ధనుంజయ్, దిశ ఎస్ఐ సావిత్రి

మువ్వన్నెల రెపరెపలు

అనకాపల్లి: ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. కలెక్టర్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. జిల్లా ప్రగతిని వివరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలపై ఆయా శాఖలు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.



గౌరవవందనం స్వీకరిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



వైఎస్సార్ పశు బీమా శకటం



మత్స్యశాఖ శకటం



వ్యవసాయశాఖ శకటం



ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

జిల్లా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు



పతాకావిష్కరణ చేస్తున్న 9వ అదనపు జిల్లా జడ్జి



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్పీ మురళీకృష్ణ



జెండా వందనం చేస్తున్న జేసీ జాహ్నవి

చోడవరం రూరల్: 75వ గణతంత్ర వేడుకలు సందర్భంగా చోడవరం కోర్టుల సముదాయంలో 9వ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ కె.రత్నకుమార్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. సబ్ జడ్జి సత్తి అరుణశ్రీ, పీడీఎం బి.సూర్యకళ, న్యాయవాదులు పాల్గొన్నారు.

అనకాపల్లి: 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం తన కార్యాలయంలో ఎస్పీ కేవీ మురళీకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 26న రాజ్యాంగం ఏర్పడిన నాటి నుంచి దేశం ప్రజాతంత్ర పరిపాలన కలిగి సంపూర్ణ గణతంత్ర రాజ్యాంగం ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయ్‌భాస్కర్, క్రైం ఎస్పీ పి.శ్రీనివాసరావు, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణా, డీఎస్పీలు వి.సుబ్బరాజు, కె.సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏవో బి.శారద, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

తుమ్మపాల: కలెక్టరేట్‌లో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. జేసీ ఎం.జాహ్నవి జాతీయ జెండా ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో డీఆర్వో బి.దయానిధి, ఉప కలెక్టర్ ఎ.మహేష్, ఏవో ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల పరిశ్రమ అభివృద్ధికి ప్రాధాన్యం కల్పించాలి

- ఎల్ఈసీసీ జాతీయ కార్యవర్గ సభ్యుడు భరణికాన రామారావు



కోళ్ల పరిశ్రమ పితామహుడు డాక్టరు బీవీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భరణికాన రామారావు, కిలపర్తి భాస్కరరావు

దేవరాపల్లి: వ్యవసాయం రంగం మాదిరిగా కోళ్ల పరిశ్రమ అభివృద్ధికి సమ ప్రాధాన్యం కల్పించి స్థాయిని పెంచాలని భారతీయ కోళ్ల పరిశ్రమ సమన్వయ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు భరణికాన రామారావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశ పౌల్ట్రీ పరిశ్రమ పితామహుడు, నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ(ఎల్ఈసీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టరు బీవీ రావు వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని రైవాడ పంచాయతీ బేతపూడిలో ఉచితంగా గుడ్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. భరణికాన రామారావు మాట్లాడుతూ పెరటికే పరిమితమైన కోళ్ల పెంపకాన్ని పౌల్ట్రీ ద్వారా కోట్లలో పెంచేలా చేసిన ఘనత డాక్టరు బీవీ రావుకే దక్కిందన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగనన్నకు రెండు కళ్లు



జైతవరం- అప్పలరాజుపురం రోడ్డు శిలాఫలకం ఆవిష్కరిస్తున్న బూడి



రైతులకు పట్టాలు అందిస్తున్న డిప్యూటీ సీఎం బూడి

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- రూ 2.64 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

చీడికాడ: సంక్షేమం, అభివృద్ధి జగనన్నకు రెండు కళ్లు అని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. చీడికాడలో రెండో రోజు శుక్రవారం ఆయన రూ.2.64 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ముందుగా రూ.1.70 కోట్లతో నిర్మించిన జైతవరం జంక్షన్ నుంచి అప్పలరాజుపురం వరకు నాలుగు కిలోమీటర్ల మేర తారురోడ్డు, రూ.69 లక్షలతో జైతవరం నుంచి శిరిజాం శివారు ఎస్.ఎన్.పురం వరకు పూర్తి చేసిన తారురోడ్డును ప్రారంభించారు. నాడు–నేడు నుంచి రూ.25 లక్షలతో పీహెచ్‌సీలో పూర్తయిన పనులు పరిశీలించారు. కోనాం జలాశయం ప్రధాన కాలువ మార్లగుమ్మిపై కూలిన మినీ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.78 లక్షలతో దీన్ని నిర్మించడం వల్ల చీడికాడ నుంచి జైతవరం మీదుగా మాడుగుల వెళ్లేందుకు వీలుకానుంది. కార్యక్రమంలో ఎంపీపీ కురచా జయమ్మ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, యువజన విభాగం అధ్యక్షుడు స్వామినాయుడు, డెయిరీ డైరెక్టర్ శిరంరెడ్డి సూర్యనారాయణ, గ్రామ సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య, కురచా నారాయణమూర్తి పాల్గొన్నారు.

64 మంది రైతులకు డీపట్టాలు అందజేత

మండలంలోని ఖండివరం, కట్టువాని అగ్రహారం, తంగుడుబిల్లి గ్రామాలకు చెందిన 64 మంది రైతులకు నూతనంగా మంజూరైన డీఫారం భూమి పట్టాలను డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పంపిణీ చేశారు. తహసీల్దార్ బి.వి.రాణి మాట్లాడుతూ 11.20 ఎకరాలకు సంబంధించి ఖండివరానికి చెందిన 49 మంది రైతులకు 10 ఎకరాలు, కె.అగ్రహారానికి చెందిన 9 మందికి 60 సెంట్లు, తంగుడుబిల్లికి చెందిన ఆరుగురు రైతులకు 60 సెంట్లు భూమికి సంబంధించి పట్టాలు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో హెచ్‌డీటీ రమేష్, మండల సర్వేయర్ కుమారస్వామి పాల్గొన్నారు.

గణతంత్రం.. ప్రగతి మంత్రం

▶7వ పేజీ తరువాయి

రూ.32 కోట్లు మంజూరై పనులు పరోగతిలో ఉన్నాయి. గవరవరం–కాశీపురం రోడ్డు విస్తరణకు రూ.20 కోట్లు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయి.

- జలజీవన్ మిషన్ పథకం ద్వారా 2,62,845 ఇళ్లకు రూ.197.73 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు ఇచ్చారు. జగనన్న కాలనీలో రూ.16,461 లక్షలతో ఏర్పాటు చేశారు.

ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలపై ఆయా శాఖలు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. మొత్తం 22 శకటాలు పాల్గొన్నాయి. ఇందులో రెవెన్యూ శాఖ ప్రదర్శించిన 'ఎన్నికల నిర్వహణ- ఏర్పాట్లు' శకటం మొదటి స్థానం, శిశు సంక్షేమ శాఖ శకటం రెండో స్థానం, విద్యా శాఖ శకటం మూడో స్థానం సాధించాయి. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. గిరిజన సంప్రదాయ థింసా నృత్యం, మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌తో యోగా, అగ్నిప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అదుపు చేస్తారనే అంశంపై ఫైర్ సిబ్బంది ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇందులో 'భారత్ హమ్‌కో' నృత్యరూపకానికి ప్రథమ బహుమతి (వినమడక ఏబీఎస్ స్కూల్), జయహో... ప్రదర్శనకు ద్వితీయ బహుమతి (కేజీబీవీ వడ్డాది), నమో నమో భారతి.. ప్రదర్శనకు తృతీయ బహుమతి (సెయింట్ జోన్స్ హైస్కూల్, కశింకోట) లభించాయి. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, జాయింట్ కలెక్టర్ జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, డీఆర్వో దయానిధి, అడిషనల్ ఎస్పీలు అధిరాజ్‌సింగ్ రాణా, విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, ఆర్డీవోలు, వివిధ విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గవరపాలెం గౌరీపరమేశ్వరుల జాతర

- అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు

అనకాపల్లి: ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతి గాంచిన గవరపాలెం గౌరీపరమేశ్వరుల జాతరకు సర్వం సిద్ధమైంది. ఇక్కడ శనివారం ప్రారంభమయ్యే ఈ ఉత్సవానికి సంబంధించి ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొణతాల సంతోష్ అప్పారావునాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 138 ఏళ్ల చరిత్ర కలిగిన అమ్మవారి మహోత్సవానికి మూడు లక్షల మంది భక్తులు విచ్చేస్తారని అంచనా.. తెల్లవారుజాము నుంచి ఆలయంలో గౌరీపరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు అమ్మవారి రథాన్ని పురవీధుల్లో ఆదివారం రాత్రి వరకూ ఊరేగిస్తారు. సోమవారం తెల్లవారు స్థానిక శారదానదిలో నిమజ్జనం చేస్తారు.



విద్యుత్ లైటింగ్ సెట్‌లు



భారీ స్థాయిలో సాంస్కృతిక ప్రదర్శనలు...

అమ్మవారి ఆలయం నుంచి భారీ స్థాయిలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. 'తాంబూలం', 'బజ్రాగ్ డ్రమ్స్', 'గరగలు', 'దాండియా', 'కేరళ వాయిద్యం', 'నవదుర్గలు', 'పులివేషాలు', నాలుగు ట్రాక్టర్లపై 'ఎలక్ట్రికల్ వేషాల బండ్లు' ప్రదర్శించనున్నారు. గవరపాలెం సంతోషిమాత ఆర్చి వద్ద మందుగుండు సీతారామయ్య గారి కుటుంబం ఆధ్వర్యంలో రాత్రి 2 నుంచి 3 గంటల వరకూ 'బాణసంచా విన్యాసాలు' ప్రత్యేక ఆకర్షణ నిలవనున్నాయి. జాతరను పురస్కరించుకుని డీఎస్పీ వి.సుబ్బరాజు ఆధ్వర్యంలో 10 మంది సీఐలు, 25 మంది ఎస్ఐలు, 200 మంది కానిస్టేబుళ్లతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఏటికొప్పాకలో వన్యప్రాణుల వేట

- కణుజు మాంసం కేజీ రూ.1000 వరకు విక్రయాలు

యలమంచిలి రూరల్: కోటవురట్ల, యలమంచిలి మండలాల సరిహద్దు అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట జోరుగా సాగుతోంది. శుక్రవారం యలమంచిలి మండలం ఏటికొప్పాకలో స్థానిక స్మగ్లర్లు కణుజు మాంసం విక్రయించారు. కేజీ మాంసం రూ.800 నుంచి రూ.1000కు విక్రయించినట్టు స్థానికులు మీడియాకు తెలిపారు. ఇలా నెలలో రెండు, మూడు సార్లు కణుజు, అడవి పంది మాంసాన్ని విక్రయిస్తున్నారని చెబుతున్నారు. ఇక్కడ మూడు ముక్కల కొండ వద్ద కణుజును చంపి ఆ మాంసాన్ని గ్రామంలో బహిరంగంగా విక్రయించడం చర్చనీయాంశమైంది. వేట కుక్కలు, నాటు తుపాకులు, ఇతర పదునైన ఆయుధాలతో వన్యప్రాణుల వేట కొనసాగిస్తున్నారు. రాత్రి పది గంటల తర్వాత వేట మొదలు పెట్టి తెల్లారేసరికి ముగించుకుని వస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి ఏటికొప్పాక అటవీ ప్రాంతం నుంచి తుపాకీ శబ్దాలు వినిపించినట్టు గ్రామస్తులు తెలిపారు. దీనిపై యలమంచిలి అటవీ బీట్ ఆఫీసర్ రమణతో మాట్లాడగా, అది కణుజా? కొండ మేక అనేది నిర్ధారించాల్సి ఉందన్నారు. యలమంచిలి ఫారెస్ట్ రేంజ్ అధికారి అనిల్ కుమార్‌ను సంప్రదించగా దీనిపై వెంటనే విచారణ చేస్తామని, కణుజును వేటాడినట్టు గుర్తిస్తే, వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



కణుజును మాంసంగా చేస్తున్న వేటగాళ్లు

రూ.లక్ష విలువ చేసే మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎస్ఈబీ సీఐ అనిల్‌కుమార్ సిబ్బంది

అనకాపల్లి: తాళంవేసి ఉన్న ఇంటిలోంచి సుమారు రూ.లక్ష విలువచేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఈబీ సీఐ అనిల్‌కుమార్ శుక్రవారం చెప్పారు. సీఐ కథనం మేరకు వివరాలు... అందిన సమాచారంతో పట్టణంలో మిరియాల కాలనీలో తాళంవేసి ఉన్న ఇంటిలో తనిఖీచేసి 791 క్వాటర్ బాటిళ్లు, 11 ఫుల్ బ్యాటళ్ల మద్యం, 179 బీర్ సీసాలు, ఒక ఫ్రిజ్‌ను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

క్లుప్తంగా

నేడు నాయిబ్రాహ్మణ సంఘం వార్షికోత్సవం

అనకాపల్లి: పట్టణ నాయిబ్రాహ్మణ సంఘం 23వ వార్షికోత్సవాన్ని ఈనెల 30న స్థానిక గవరపాలెం సంఘం కార్యాలయంలో నిర్వహించనున్నట్టు సంఘం ప్రధాన కార్యదర్శి కందికొండ గంగరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం సభ్యులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

కశింకోట ఎస్ఐగా రమేష్‌బాబు


బాధ్యతలు స్వీకరించిన రమేష్‌బాబు

కశింకోట: స్థానిక ఎస్ఐగా కె.రమేష్‌బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన అదనపు ఎస్ఐ జక్కుల నాగేశ్వర రావు శ్రీకాకుళానికి బదిలీ అయ్యారు.అక్కడి నుంచి రమేష్‌బాబు ఇక్కడకు బదిలీపై వచ్చి, బాధ్యతలు చేపట్టారు.

నేడు సాయిబాబా తీర్థ మహోత్సవం

కశింకోట: మండలంలోని చింతలపాలెంలో సాయిబాబా తీర్థ మహోత్సవం శనివారం జరగనుంది. చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటారు. విద్యుద్దీపాలంకరణతో పాటు భక్తుల కోసం తగిన ఏర్పాట్లు చేశారు.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

అనకాపల్లి: పట్టణ, మండలంలోని పలు అభివృద్ధి పనులకు శనివారం ఉదయం 10 గంటలకు శంకుస్థాపనలు చేయనున్నట్టు ఎంపీ బి.వి.సత్యవతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పాల్గొంటారని పేర్కొన్నారు. రూ.1.60కోట్ల (ఎంపీ నిధులు)తో సామాజిక సాంస్కృతిక భవనం, కలెక్టర్ కార్యాలయ అప్రోచ్ రోడ్డు విస్తరణ, కోల్ ఇండియా సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.89లక్షలతో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమిపూజ, ఎన్‌టీపీసీ సీఎస్ఆర్ రూ.2 కోట్లతో గవరపాలెం ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులకు శంకుస్థాన చేయనున్నట్టు తెలిపారు.

ఉపకార వేతనానికి యశస్విని ఎంపిక


దేవర యశస్విని ని అభినందిస్తున్న హెచ్‌ఎం స్వర్ణకుమారి

కశింకోట: స్థానిక బాలికల హైస్కూలులో 8వ తరగతి చదువుతున్న దేవర యశస్విని జాతీయ ప్రతిభా ఉపకార వేతనం (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైంది. గత ఏడాది జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అర్హత సాధించింది. ఇంటర్మీడియెట్ వరకు ఏడాదికి రూ.12,500 చొప్పున ఉపకార వేతనం అందనుంది. ఆమెను హెచ్‌ఎం ఎం.ఎస్. స్వర్ణకుమారి, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షుడు యల్లపు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

అనకాపల్లి సినిమాలు

గుంటూరు కారం	: రాజా
గుంటూరు కారం	: సత్యనారాయణ స్క్రీన్-1
హనుమాన్	: సత్యనారాయణ స్క్రీన్-2
నా సామిరంగ	: షిర్డీసాయి
సైంధవ్	: పర్తిసాయి
గుంటూరు కారం(రెండు షోలు)	
హనుమాన్	: వెంకటేశ్వర
నా సామిరంగ	: శ్రీసత్య
హనుమాన్	: రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి: స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 63 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-5 యూనిట్లు, బి పాజిటివ్-10 యూనిట్లు, ఒ పాజిటివ్-40 యూనిట్లు, ఏబీ పాజిటివ్-5 యూనిట్లు, ఒ నెగిటివ్-2 యూనిట్లు, ఏబీ నెగిటివ్-1 యూనిట్ శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు టెక్నిషన్ యు.లోకేష్ (ఫోన్ నంబర్ 9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శుక్రవారం 252 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 198 మందికి సిలెండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ(ఫోన్ నంబర్ 08924223595)ని సంప్రదించవచ్చు.


అనకాపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న నర్సింహరావు


హ్యాపీకిడ్స్ స్కూల్ వద్ద రచయిత యిమ్మిడిశెట్టి చక్రపాణికి మెమెంటో అందిస్తున్న గిరీష్‌కుమార్


సబ్ ట్రెజరీ కార్యాలయంలో సయ్యద్‌సలీంను సత్కరిస్తున్న విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు


ఎన్టీఆర్ మార్కెట్‌యార్డులో జెండా ఆవిష్కరిస్తున్న నాయుడు


సెయింట్ జాన్స్ స్కూలులో దేశ నేతల వేషధారణలో విద్యార్థులు

మువ్వన్నెల రెపరెపలు

- వాడవాడలా ఘనంగా గణతంత్ర దినోత్సవం
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు, నాయకులు

అనకాపల్లి: పట్టణ, మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఇతర సంస్థల్లో జాతీయ జెండాను ఎగుర వేసి గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఎ.జె. చిన్నికృష్ణ, ఆర్‌ఏఆర్ఎస్ కార్యాలయంలో ఏడీఆర్ పి.వి.కె. జగన్నాథరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కోర్టు ఆవరణలో జిల్లా న్యాయమూర్తి ఎన్.శ్రీవిద్య జాతీయ జెండాను ఎగురవేశారు. న్యాయమూర్తులు గంగరాజు, ప్రదీప, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖరమంత్రి సాయివెంకట లక్ష్మణ్ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.వి.నరసింహారావు జెండాను ఆవిష్కరించగా, ఎంపీపీ గొర్లి సూరిబాబు రిపబ్లిక్ డే గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బీశెట్టి వరహ సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఉడ్‌పేట హ్యాపీ కిడ్‌స్కూల్లో కరస్పాండెంట్ శెట్టి గిరీష్‌కుమార్, సబ్‌జైలులో సూపరింటెండెంట్ వై.ఎస్.గణేష్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సయ్యద్‌సలీంను విశ్రాంత ఉద్యోగులు సత్కరించారు. హిమశేఖర్ కళాశాలలో చైర్మన్ కె.జనార్దన్, వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మార్కెట్‌యార్డులో సీనియర్ సభ్యులు డి.డి.నాయుడు జెండా ఆవిష్కరించారు. వాసవీ వనితా క్లబ్ మండల అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో ఉడ్‌పేట స్కూల్లో జెండా ఆవిష్కరించారు.

కశింకోట: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఇతర సంస్థల్లో గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వి.వి. రవికుమార్ జెండా వందనం చేశారు. ఎంపీపీ కలగా లక్ష్మి, వైఎస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, వైఎస్సార్ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, ఈవోఆర్‌డీ సోమరాజు, ఆర్‌ఈసీఎస్ మాజీ డైరెక్టర్ పెంటకోట శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కె.సురేష్‌నాయుడు జెండా ఎరుగువేశారు. కశింకోట పోలీసు స్టేషన్‌లో సీఐ ఎం.ఆనంద్‌బాబు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. డీపీఎన్ జెడ్పీ హైస్కూలులో హెచ్‌ఎం ఎం.ఆర్.వి. అప్పారావు, బాలికల హైస్కూలులో హెచ్‌ఎం ఎం.ఎస్. స్వర్ణకుమారి, సెయింట్ జాన్స్ స్కూలులో స్కూలు డైరెక్టర్ బత్తుల నోబుల్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కశింకోట సంతబయలు వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు. తాళ్లపాలెంలో బీజేపీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొన్నగంటి అప్పారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు కరక సత్యనారాయణ, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పంచాడ గంగరావు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు మళ్ల ప్రకాష్, ఉపాధ్యక్షుడు బి. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. కశింకోట ఏపీఈపీడీసీఎల్ డివిజన్ (పూర్వ ఆర్‌ఈసీఎస్) కార్యాలయంలో డీఈ రామకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ కలగా లక్ష్మి సమక్షంలో వైద్యాధికారి యశోద, పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైఎస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, సర్పంచ్ మంత్రి జయరజని తదితరులు పాల్గొన్నారు.


కశింకోట సెయింట్ జాన్స్ స్కూలులో బాలికల నృత్య ప్రదర్శన


కశింకోట డీపీఎన్ జెడ్పీ హైస్కూలులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న పెంటకోట జ్యోతి


కశింకోట సంతబయలు అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మళ్ల బుల్లిబాబు


కశింకోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో రవికుమార్


కశింకోట పోలీసు స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న సీఐ ఆనంద్‌బాబు


తాళ్లపాలెంలో జెండా ఎగురవేస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొన్నగంటి అప్పారావు


గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మహిళా మార్ట్ సిబ్బంది


జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ- వైఎస్సార్ క్రాంతి పథం శకటం


జీవీఎంసీ పెదబొడ్డేపల్లి హైస్కూల్‌లో ఎన్‌సీసీ క్యాడెట్ల మార్చ్‌పాస్ట్



సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రథమ, తృతీయస్థానాలు సాధించిన పినగాడి కేజీబీవీ, కశింకోట హైస్కూల్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి

సీఎం సభను విజయవంతం చేయాలి

కశింకోట: విశాఖలోని భీమిలి వద్ద జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ కలగా లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు కశింకోట మండల పరిషత్ వద్ద నుంచి పార్టీ శ్రేణులతో బయలుదేరి తరలి వెళ్లనున్నట్టు వారు చెప్పారు.

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పిలుపు మేరకు పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ సారధ్యంలో మండల గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు చేరుకుని బస్సులు, కార్లు తదితర వాహనాల్లో తరలి వెళ్లనున్నట్టు చెప్పారు. మండలంలోని శ్రేణులు అంతా ముందుగా కశింకోట చేరుకోవాలన్నారు. సిద్ధం ఉత్తరాంధ్ర వైఎస్సార్ కుటుంబ సభ్యుల బహిరంగ సభను విజయవంతం చేయాలని

30 మంది బాలికలకు సైకిళ్ల పంపిణీ

యలమంచిలి రూరల్: దేవదాయశాఖ సామాజిక సేవలను విస్తృతం చేస్తోంది. ఆ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక దేవదాయ అధికారులు బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు. సత్రం నిధులతో కొనుగోలు చేసిన 30 సైకిళ్లను ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న బాలికలకు యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, ఎంపీపీ బోదెపుగోవింద్ గుర్రప్ప కల్యా ణ మండపం ఆవరణలో జరిగిన ఓ కార్యక్రమంలో అందజేశారు. ఏటా సైకిళ్ల పంపిణీ, ప్రతిశనివారం ఉచిత హోమియో వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని యలమంచిలి దేవదాయశాఖ కార్యనిర్వహణ శాఖాధికారి టి.సాంబశివరావు తెలిపారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాసరాజు,మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు,దూది నర్సింహమూర్తి,మళ్ల కొండబాబు పాల్గొన్నారు.


బాలికకు సైకిల్ అందజేస్తున్న రమాకుమారి, గోవింద్

కన్నులపండువగా వెంకన్న కల్యాణం

అచ్యుతాపురం: వెంకన్న నామ స్మరణతో అచ్యుతాపురంలోని పోలీస్ గ్రౌండ్ శుక్రవారం మార్మోగింది. సరిసా శ్రీను ఆధ్వర్యంలో కన్నులపండువగా వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. పలువురు వీఐపీలు స్వామి వారిని దర్శించుకున్నా రు. హోమాలు, అన్నమయ్య కీర్తనలతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.స్వామి వారి ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.


అచ్యుతాపురం పోలీస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కల్యాణ వేదిక

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు

ఎస్.రాయవరం: పాయకరావుపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లోని 32 ఉన్నత పాఠశాలల్లో భారతరాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థులకు బహుమతులు అందజేసినట్టు సమతా సైనిక్ దళ అధ్యక్షుడు జాన్ తెలిపారు.


గుడివాడ పాఠశాలలో బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

గంగాదేవిపేటలో మౌలిక వసతుల కల్పనకు కృషి

మునగపాక: మూలపేట పంచాయతీ శివారు గంగాదేవిపేటలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ భీశెట్టి గంగప్పల నాయుడు తెలిపారు. గంగాదేవిపేట లో 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ. 1.50 లక్షలతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శుక్రవారం ఆయన భూమి పూజ చేసి, మాట్లాడారు. ఉప సర్పంచ్ మొల్లేటి దేవీచంద్ర, వార్డు సభ్యులు కె.వి.ఎ. నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.


అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్ గంగప్పలనాయుడు

ఘనంగా అభయాంజనేయ స్వామి తీర్థమహోత్సవం


అభయాంజనేయస్వామిని దర్శించుకుంటున్న అనకాపల్లి సమన్వయకర్త భరత్‌కుమార్

కశింకోట: ఎ.ఎస్.పేట శివారు గొబ్బూరుపాలెంలో అభయాంజనేయస్వామి తీర్థమహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ ఈ సందర్భంగా అభయాంజనేయస్వామి, దుర్గాదేవి ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ రమణారావు పాల్గొన్నారు.

కశింకోట ఎంపీడీవో బదిలీ

కశింకోట: స్థానిక ఎంపీడీవో వి.వి.రవికుమార్‌కు తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ అయింది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బదిలీ చేశారు. రవికుమార్ ఆరు నెలల క్రితం బదిలీపై ఇక్కడికి వచ్చారు.అనతి కాలంలోనే ఉత్తమ సేవలందిస్తూ పలు దఫాలు ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. ఈనేపథ్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ రవి పటాన్‌శెట్టి నుంచి పురస్కారాన్ని కూడా అందుకున్నారు. అయితే విశాఖ జిల్లా భీమిలికి చెందిన వారు కావడంతో స్థానికులు ఎన్నికల సమయంలో సొంత జిల్లాలో విధుల్లో ఉండకూడదనే నిబంధనల వల్ల బదిలీ చేశారని సమాచారం.

గృహోపకరణాల దగ్ధం

బుచ్చెయ్యపేట: రాజాంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మరిసా మేరీ ఇంట్లో గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. శుక్రవారం ఆమె ఇంట్లో ఫ్రిజ్ వెనుక గ్యాస్ లీకై మంటలు వ్యాపించి రూ.20 వేలతో పాటు దుస్తులు, వంట సామగ్రి, గ్రైండర్ తదితర వస్తువులు కాలిపోయాయి. రూ.1.50 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితురాలు వాపోయింది.

పాము కాటుతో మాజీ ఎంపీటీసీ మృతి

ఎస్.రాయవరం: ఉప్పరాపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శానాపతి రామునాయుడు (65) శుక్రవారం పాము కాటుకు గురై మృతి చెందారు. పొలానికి వెళ్లిన ఆయనను పాము కాటు వేయడంతో మృతి చెందారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు హెడ్‌కానిస్టేబుల్ పవన్ తెలిపారు.


రామునాయుడు మృతదేహం

మునగపాక ఎస్ఐగా ప్రసాదరావు



మునగపాక: స్థానిక ఎస్ఐగా పి.ప్రసాదరావు నియమితులయ్యారు. ఎస్ఐల బదిలీల్లో భాగంగా స్థానిక ఎస్ఐగా ఇంతవరకు సేవలందించిన మహమ్మద్‌అలీ షరీఫ్‌ను అనకాపల్లి టౌన్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఎస్.రాయవరం ఎస్ఐగా పనిచేసిన ప్రసాదరావును నియమించారు.

సత్తా చాటిన కైలాసపట్నం క్రీడాకారులు

కోటవురట్ల: నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీల్లో కైలాసపట్నానికి చెందిన బాలీబాల్ క్రీడాకారులు సత్తా చాటారు. విజేతలను మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు శాలువాలు, షీల్డ్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీ యువసేన అధ్యక్షుడు చామంతుల శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు సిద్దాబత్తుల ఉమాదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు సిద్దాబత్తుల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సిద్దాబత్తుల నాగేశ్వరరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వంతర వెంకటలక్ష్మి అభినందించారు.


ఆడుదాం ఆంధ్రా వాలీబాల్ టోర్నీ విజేత టీమ్‌తో మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు

మోడల్ స్కూల్‌లో సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ

మునగపాక: పాటిపల్లి మోడల్ స్కూల్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. టి.సిరసపల్లికి చెందిన సేవా వికాస సంస్థ సభ్యుల సౌజన్యంతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.సేవా వికాస్ సంస్థ చైర్మన్ పొలమరశెట్టి సాయిరామ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవోలు వేణుగోపాలరావు,శివనాయుడు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.వి.ఎస్.లక్ష్మి, సేవా వికాస్ సంస్థ సభ్యులు పొలమరశెట్టి సత్య జగ్గారావు, పొలమరశెట్టి ఆనంద్, పొలమరశెట్టి వీరప్పారావు, వాసంతి, బుద్ద దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. మోడల్ స్కూల్‌లో పదవతరగతిలో అధికమార్కులు సాధించిన విద్యార్థులకు, ఎన్ఎంఎంఎస్‌లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

మెయిన్ రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

నర్సీపట్నం: రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శుక్రవారం పరిశీలించారు. పట్టణంలోని కొత్తవీధి వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పెదబొడ్డేడ వరకు ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజల అభీష్టం మేరకు 30 అడుగుల మేర రోడ్డు విస్తరిస్తున్నామన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య ఉండదన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు, దేశ నాయకులు విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, సచివాలయాల మున్సిపల్ కన్వీనర్ తమరాన శ్రీనివాస్, మున్సిపల్ డీఈ నారాయణ, ఏఈ రవికుమార్ పాల్గొన్నారు.


విగ్రహాల ఏర్పాటుపై ఇంజినీరింగ్ అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే గణేష్